రైతే దేశానికి బలం
వ్యవసాయమే భవిష్యత్తు

రైతు బలం... దేశం బలం

# ఆదిత్య

వ్యవసాయ పత్రిక

( టీ మీడియా అనుబంధం )



- సంపుటి : 02
- సంచిక : 02
- తేది : 21-07-2026 మంగళవారం
- పేజీలు : 04
- వెలలు : 05

వ్యవసాయ సమాచారం | మార్కెట్ సమాచారం | వాతావరణ సమాచారం | ధరలు వివరాలు | పశు సంరక్షణ సమాచారం | వ్యవసాయ పరిశోధన

Follow Us :

T MEDIA

Published From : Hyderabad, Telangana | www.tmedia.in | info@tmedia.in

## జీవ ఎరువుల వినియోగానికి నైపుణ్య లోటు అడ్డంకి

దేశంలో సేంద్రియ, సహజ వ్యవసాయానికి ప్రాధాన్యం పెరుగుతున్న సందర్భంగా బయో-ఇన్‌పుట్‌లు (జీవ ఎరువులు, బయో-పెస్టిసైడ్లు, బయో-స్టిములెంట్లు) వినియోగం వేగంగా పెరిగే అవకాశముందని కేంద్ర వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. అయితే, ఈ రంగంలో శిక్షణ పొందిన సిబ్బంది కొరత ప్రధాన సవాలుగా మారిందని కేంద్ర వ్యవసాయ కమిషనర్ పీ.కె. సింగ్ తెలిపారు.

- రసాయన ఎరువుల తయారీతో పోలిస్తే జీవ ఎరువుల తయారీలో సూక్ష్మజీవులు, ఫెర్మెంటేషన, బయోలాజికల్ ప్రాసెసింగ్ వంటి ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అవసరం.
- భారతదేశంలో సుమారు 14 కోట్ల మంది రైతులు ప్రతి హెక్టారుకు 2 నుంచి 2.5 టన్నుల చొప్పున బయో-ఇన్‌పుట్‌లను ఉపయోగించడం ప్రారంభిస్తే, దేశంలో ఏటా 20 నుంచి 30 కోట్ల టన్నుల డిమాండ్ ఏర్పడే అవకాశం.
- అధికారులు రైతులకు నాణ్యమైన జీవ ఎరువులు అందించడం, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు మరియు పరిశ్రమలకు సాంకేతిక సహాయం అందించడం ద్వారా రసాయన ఎరువుల వినియోగాన్ని 25–50 శాతం వరకు తగ్గించే అవకాశం.
- జీవ ఎరువుల విస్తృత వినియోగం నేల సారాన్ని పెంచడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుంది.



## ఎల్‌నినో ప్రభావం – రైతుల్లో ఆందోళన

ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. జూలై మధ్య నాటికి రాష్ట్రంలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే సుమారు 35 శాతం వర్షాభావం నమోదైంది. దీనివల్ల ఖరీఫ్ సీజన్‌లో వరి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ తదితర పంటల సాగు తీవ్రంగా ప్రభావితమవుతోంది.

- జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిపోవడం, వర్షాలు ఆలస్యంగా కురవడం వల్ల రైతులు విత్తనాలు వేసేందుకు వెనుకంజ వేస్తున్నారు.
- ఇప్పటికే విత్తిన పంటలు కూడా తగ్గిన తేమ లేక ఎండిపోతాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.
- ముఖ్యంగా వర్షాధార వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతాల్లో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది.
- వ్యవసాయ నిపుణులు రైతులు ప్రస్తుత పరిస్థితుల్లో తక్కువ నీటితో సాగయ్యే పంటలు, ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని సూచిస్తున్నారు.
- కేంద్ర ప్రభుత్వం ఎల్‌నినో ప్రభావానికి గురయ్యే జిల్లాల కోసం ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది.
- రైతులు వెంటనే సాగునీటి అందుబాటు పెంచడం, పంట నష్టపరిహారం, విత్తనాలు—ఎరువులపై ప్రత్యేక సబ్సిడీలు, పంట బీమా పరిహారాలను త్వరితగతిన అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## వర్షాభావ ప్రాంతాలకు వరం – 406 వాటర్‌షెడ్ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రతిపాదనలు

వర్షాభావ ప్రాంతాల్లో భూసారాన్ని పెంపొందించడం, వర్షపు నీటిని సమర్థంగా వినియోగించడం, రైతులకు దీర్ఘకాలిక నీటి భద్రత కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రణాళికను సిద్ధం చేసింది.

- కేంద్రం అమలు చేయనున్న ప్రధానమంత్రి కృషి సంచాయీ యోజన-వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కాంపోనెంట్ (డబ్ల్యూడీసీ) 3.0 కింద రూ.3520 కోట్లతో 406 వాటర్‌షెడ్ ప్రాజెక్టులను ప్రతిపాదించింది.
- ఈ ప్రాజెక్టుల ద్వారా 19 జిల్లాలు, 4 ఐటీడీఏల పరిధిలో ఐదేళ్లలో 16.10 లక్షల హెక్టార్ల భూభాగాన్ని అభివృద్ధి చేయనున్నారు.
- ప్రస్తుతం అమల్లో ఉన్న డబ్ల్యూడీసీ 2.0 కింద రూ.555 కోట్ల వ్యయంతో 50 వాటర్‌షెడ్ ప్రాజెక్టులు చేపట్టి 2.44 లక్షల హెక్టార్లలో పనులు కొనసాగుతున్నాయి.
- ఈ ప్రాజెక్టులు మరో రెండు నెలల్లో పూర్తికానున్నాయి. తరువాత దశలో మరింత విస్తృతంగా కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు.



## వెదురు హబ్‌గా ‘రంపచోడవరం’

పోలవరం జిల్లాలోని రంపచోడవరాన్ని రాష్ట్రంలోనే కీలక వెదురు సరఫరా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేసింది.

- అగర్‌బత్తీలు, కాగితం, బయో ఇంధనం తదితర ఉత్పత్తుల తయారీకి అవసరమైన వెదురును పెద్దఎత్తున చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్న పరిస్థితిని మార్చే దిశగా ప్రణాళిక.
- అటవీ ప్రాంతాల్లో సహజసిద్ధంగా పెరిగే వెదురుపై గిరిజనులకు సేకరణ హక్కులు కల్పించడంతో పాటు, విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా ఆదాయం పెంపు.
- వ్యక్తిగత సాగు కోసం ఆర్‌డీఎఫ్‌ఆర్ పట్టాలు ఇస్తుండగా, ఇకపై అటవీ ఫలసాయం సేకరణ, సంరక్షణ, నిర్వహణ కోసం గ్రామాల వారీగా కమ్యూనిటీ ఫారెస్ట్ రిసోర్స్ రైట్స్ (సీఎఫ్‌ఆర్‌ఆర్) పట్టాలు జారీ చేయనున్నారు.
- రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని 114 గ్రామాల్లో మొత్తం 50,968 ఎకరాల అటవీ విస్తీర్ణాన్ని గుర్తించారు.
- చింతూరు ఐటీడీఏ పరిధిలోని సిరిశినపల్లి, ఎర్రగొండపాక గ్రామాల్లో 3,256.92 ఎకరాల అటవీ భూవలో కూడా వెదురు సాగు, సేకరణ హక్కులను గిరిజనులకు అప్పగించనున్నారు.





“నేల సారం.. రైతు బలం.. దేశ సంపద!”

రైతు సమస్యల కోసం సంప్రదించండి : 70326 70326